ఒకే పండు
ఒకరికి బలాన్నిచ్చి
మరొకరిని
బలి తీసుకుందంటే
ఈ సృష్టి రహస్యం...?

పినిశెట్టి
శ్రీరామమూర్తి
కథ

# అతి సర్వత్రా వర్జయేత్

అది మల్లెలవాసన గుబాళించే, మామిడి పండ్ల మాధుర్యాన్ని చవిచూపించే మండు వేసంగి టీపిలో చేదులాంటి కాలం 7 గంటలకే కాలకృత్యాలు తీర్చుకొని ఆఫీసు గదిలో ఒక 'లా' పుస్తకం చదివేస్తూ పాయింట్స్ నోట్ చేసుకుంటున్నా.

"బంగినపల్లి మామిడి పళ్ళండి బాబ్" కంచుగంటలా మోగింది గేటుదగ్గర పళ్ళమ్మేవాడి కంఠం!

నా గుండెల్లో రాయి పడినంత పనయింది. అది మావిళ్ళయ్య గొంతే. మైకు అక్కర్లేకుండానే మూడు ఫర్లాంగులు వినిపిస్తుంది. ఆ పిలుపు వెనకగదిలోఉన్న మా నాన్నగారు ఎక్కడ వింటారోనని గేటు దగ్గర్నుంచే పంపించేద్దామని హాల్లో నుంచి తొందరగా వెలుపలకొచ్చాను

పిలువని పేరంటంగా గేటు తోసుక లోపలికొచ్చి బరువైన పళ్ళగంపతో అరుగు ప్రక్కగా నిలిచి ఆశగా నాకేసి చూస్తూ ప్రత్యక్షమయ్యాడు

పళ్ళు చూడగానే నాకళ్లు చెదిరాయి. బంగారపు ముద్దల్లా బరువుగా పరువంతో ఉన్న ఆ మామిడిపళ్ళు చూడ్డంతో కొనాలి తినాలి అనే ప్రలోభం నాలోకూడా ఏర్పడింది అయినా నిగ్రహించుకోడానికి ప్రయత్నిస్తున్నా.

"ఏంది బాబ్! అట్టా కొయ్యబొమ్మలాగ నిలబడిపోయినారు. తట్టమీద చెయ్యేసి దించండి బాబ్"

"మావుళ్ళయ్యా"

"బాబ్"

"నీతో ఒక సంగతి చెప్పాలని



అంటున్నా"

ఇంకా మాట పూర్తిగా లేదు "అబ్బబ్బా మెత నాగేస్తుండాది. ముందు బరువు దించండి బావ్. ఆ తరువాత మాటలు" అని కాస్త విసుక్కున్నాడు

ఆ బరువును నిలవరించుకోడానికి వాడి తల బేలెన్సు లేనట్టు అటూ ఇటూ వూగిసలాడుతోంది

వాడి అవస్థ చూడలేక చేతి సాయంతో తట్ట అరుగుమీదకు దింపాను విషయం మెల్లగా చెబుతాను.

"ఇదిగో బావ్! ఏది చెప్పాలన్నా ఆ తరువాత మీ బోణీకోసం మీ గేటుగుమ్మం కాడ కేకెట్టాను. గంప మీ కాళ్ళకాడ దింపినాను" అంటూ మిసమిసలాడే మచ్చలేని మావిడిపళ్ళు ఏరి క్రింద పెడుతున్నాడు.

"మావుళ్ళయ్యా!" కష్టంగానే ధ్వనించింది నా కంఠం అదేం పట్టనట్టు "మీరింకేమీ చెప్పొద్దు బావ్ ఇది అమలాపురం బంగినపల్లి కోనసీమ కొబ్బరికాయంత సైజు. పంచదార తేనె కూడా దాని ముందు బలాదూర్ బావ్! ఈ మొగనంచి వస్తుంటే పదిమంది కేకేసినారు ఆళ్ళకాడికెళ్ళినానా? అహా! ఎందుకంటారు? మీది బంగారు బోణి! మీ చేత్తో పైసలిచ్చేరా ఈదికిడికెళ్ళేతలికి గంప కాళీ! ఊఁ! అంత మంచి బోణీ తవరిది" అంటూ పాతిక పళ్ళు లెక్కపెట్టి ముందు పెట్టాడు.

ఇదే సెంటిమెంటు పదేళ్ళుగా నామీద అప్లైచేస్తూ ఏ కాలంలో ఏ పండు వచ్చినా బలవంతంగా నాచేత కొనిపించడానికి అలవాటుపడ్డాడు మావుళ్ళయ్య

ఈ దఫా ఆ పప్పులుడకనివ్వకూడదనే నిర్దిష్ట నిర్ణయానికొచ్చాను నా కోసం కాదు. మా నాన్నగారికోసం.

"ఈ పాతిక అంగడిలో కొంటే పాతిక రూపాయలు బావ్! మీరుమాత్రం పదిహేను ఇవ్వండి బావ్!" అని చేతులు దులుపుకున్నాడు.

"ఈ యేడు నేను మామిడిపళ్ళు కొనదలచుకోలేదు మావుళ్ళయ్యా! తిరిగి తీసుకపో!" అంటూ వెనుతిరిగాను.

"బావ్!"

నిజంగా పాదాలే పట్టుకున్నాడు. కదల్లేకపోయా వెనక్కు తిరిగిచూశా! వాడి కళ్ళు చెమ్మగిల్లాయి నా మనసు కాస్త మెత్తబడింది

"మావుళ్ళయ్యా! నీ మీద కోపం లేదు. మా నాన్నగార్కి చక్కెర వ్యాధి. డైబిటీస్ పేషెంటుగా మంచం పట్టారు. మావిడిపళ్ళంటే ఆయనకు ప్రాణం. ఇవి చూశారా... విడిచిపెట్టరు ఇవి తిన్నారా.. ఆయన మనకు దక్కరు పైగా రక్తపు పోటు ఎక్కువగా వుంది"

"చెరకు రసాలు, పంచదార కలశాలు" అంటూ మరో కంఠం గేటుదగ్గర ఇంగ్ మంది

అంతే; మావుళ్ళయ్య కళ్ళు ఎర్రబడ్డాయి. ఒక్క ఉదుటున గేటుదగ్గర కురికాడు.

"ఎకడవురా నాయాలా! ఈ యీడలో కొచ్చి, ఆపైన నేనమ్మే ఇంటికాడకొచ్చి.... [illegible] గదెలాగ అమ్ముతావు? [illegible] నాయాలా! ఈ యీది నాదిరా! ఈ యీదిలో మరొకడు పళ్ళమ్మాడో, మక్కె

తిరగ బొడిసేత్తా అం!" అంటూ చొక్కా చేతులు మడతబెడుతున్నాడు

మావుళ్ళయ్య మొరటుమనిషి ఏం తొందరపడబోతాడోనని నేనూ వెనకాలే వెళ్ళా!

"ఈ యీది నీదా?" అమాయకంగానే అడిగాడు కొత్తగా పళ్ళమ్మడానికొచ్చిన ఆ మనిషి

"దానికి సాక్షికం ఈ బాబుగారేరా! అడుగు! పదేళ్ళనుండి నేను పళ్ళ యవ్వారం మొదలెట్టినకాడినుండి ఈయీది నాది. మరో పురుగొచ్చిందో నలిపిపారేస్తాన. కొత్తమొగంలా వున్నావ్. మావుళ్ళయ్య సంగతేంటని ఎవడినన్నా అడగరా చెబుతాడు. పగపట్టానో తాచుపామునోయి!"

మావుళ్ళయ్య ఆకారం, ఆ అభినయం చూసి నిజంగా కొత్త మనిషి "తెలీకొచ్చాను బాబూ! ఇంకెప్పుడూరాను!" అంటూ భయంగానే తిరుగుమొకంపట్టాడా బక్కవాడు

మావుళ్ళయ్య అన్నమాటల్లో అబద్ధం లేదు ఏకాలంలో ఏ పండొచ్చినా ఆ వీధి మొత్తానికి సప్లయి చేసేవాడు మావుళ్ళయ్యే ఆది నర్సాపురంలో టైలర్ హైస్కూలు ఎదురుగా కులీన కుటుంబాలూ, లాయర్లూ వుండే కోర్టుప్రక్క ఒక పెద్దవీధి ఆ వీధిలో మరొకడెవడైనా పళ్లు అమ్మచూస్తే దౌర్జన్యంగానైనా వాణ్ణిగెంటివేయటం వాడికి పరిపాటైంది. ఇలాంటిగొడవల్లో మావుళ్ళయ్య నలుగురైదుగుర్ని కొట్టడంకూడా జరిగింది అయినా మావుళ్ళయ్యదే గెలుపయింది. ఈ వీరాన్ని అరికట్టే నాధుడు లేకపోవడం వల్ల వాడిమరుసుతనానికి హద్దులు లేక



పోయాను.

విజయగర్వంతో తిరిగి అరుగుదగ్గర కొచ్చిన మావుళ్ళయ్య ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయాడు.

వేరుగా పెట్టిన పాతిక మామిడిపళ్ళూ అక్కడలేవు వెనకవచ్చిన నేనూ హతబుద్ధుడనై అలాగే వుండిపోయాను.

గుమ్మంలో మాయావిడ గంభీరంగా చూస్తూ నిలబడి వుంది.

"ఇక్కడ మామిడిపళ్లు..."

"మావగారు తన గదిలోకి తీసుకెళ్ళిపోయారు"

"ఆఁ"

ఆ మాట నిజంగా నాకు పిడుగుపాటైంది.

"మీ మాటలన్నీ చాటునుంచి విన్నారట! ఈ పదిహేను రూపాయలు మావుళ్ళయ్యకిమ్మనిచ్చారు"

మాన్పడిచూస్తున్న నాచేతిలో పెట్టింది.

"బుద్ధుందా?" అని గట్టిగా అరచాను.

"ఎవరికి?" వెళుతూ వెనక్కుతిరిగి అడిగింది మాయావిడ

ఏం సమాధానం చెప్పను? బుద్ధిలేనిది ఎవరికి?

మావుళ్ళయ్య బొంగురుగా నవ్వుతూ "ఏటయిపేదేటిబావ్! మీచేతి బోణీ అయింది నాకంతేచాలు" అంటూ చేతిలో డబ్బు నేనివ్వకుండానే తీసేసుకున్నాడు.

"మనుషులు వచ్చినాసరే" బాధగా అరచాను.

భయంగా చూశాడు.

"వెళ్ళు! మరోసారి గేటు దగ్గరకొచ్చి "పళ్ళు పళ్ళు" అని కేకలేశావా పళ్ళు రాలగొడతాను...లేదా జైలుకు పంపిస్తాను"

కోపంతో నా కంఠం కంపితమయ్యింది.

మావుళ్లయ్య గంప నెత్తిన పెట్టుకొని వెనక్కు తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

మంచం మీద కూర్చున్న మా నాన్నగారు అప్పటికే రెండు పళ్ళు తినేశాడు. మూడోపండు ఆబగా ఆరగిస్తున్నాడు.

ఈ దృశ్యం కళ్ళారా చూసిన నా ఆవేశం అదుపుతప్పింది.

"నాన్నా!"

ఏదో తప్పుచేసిన వాడిలా దీనంగా నా కేసి చూశాడు మానాన్న.

"వీళ్ళేదు! ఇకమీరు మామిడిపండు ముట్టుకోడానికి వీల్లేదు" అంటూనే ఆయన చేతిలో పండు లాక్కొని గది బైటకు గిరాటు వేశాను

గది గుమ్మం దగ్గర నిలబడ్డ మా ఆవిడ కాళ్ళదగ్గర పడింది. ఆచితికినపండు లోనికి వచ్చిన మా యావిడ కాళీ కంచం, నీళ్ళ గ్లాసు మా నాన్నగారి ముందుంచి ఆ చితికిన పండు తీసుకవెళ్ళింది. నాన్నగారు చేతులు మూతి శుభ్రం చేసుకున్నారు

ప్రక్కన బాస్కెట్లో వున్న పళ్ళు లెక్కచూశా

"మీరు తిన్నవి రెండేగ? మరో పండేది?"

"మా నాన్నకిచ్చా" చంటిపిల్లాడిలా మొగం తిప్పుకొని వారు సమాధానం చెప్పారు

మా బుజ్జికి మా నాన్నగారి తండ్రిపేరే పెట్టారు. అందుకే వాడ్ని నాన్న అంటారు. మా బుజ్జిగాడికి అయిదేళ్ళు మామిడిపండు

చీకుతూ గుమ్మం ముందు ప్రత్యక్ష మయ్యాడు

"బుజ్జీ"

నేనులేచేలోగానే వాడు పారిపోయాడు.

"బాబూ" అది మానాన్నగారి పిలుపు. మనసు చీకాకుగా వున్నా ఆగక తప్పలేదు.

"ఇది సాయంకాలం కదూ?"

"కాదు ఉదయం"

"ఆఁ బాబ్జీకి. నాకు పొద్దుగూకే వేళ నీకు మాత్రం మధ్యాహ్నం"

మా నాన్నగారు జడ్జిపదవి నిర్వహించి రిటైర్ అయ్యారు డెబ్బై అయిదేళ్ళ వృద్ధు లయినారు ఆయన మాటల్లో వ్యంగ్యం ఇప్పటికీ తొణికిసలాడుతూనే వుంటుంది. నేను ఏకయ్యోమపడిలో పడ్డా!

"మీ మాటల్లో అర్థం?"

"అయికూడా అడిగేంటలో అర్థం?" తిరి ప్రశ్నించాను.

ఇప్పుడు నేనేం సమాధానం చెప్పను

"పిచ్చి నాన్నా! నాకు ఈని శ్రద్ధ నా శరీరంమీద నీకెంత ఎందుకు బాబూ! నిజమే; పళ్ళల్లో మామిడిపండు అతి రుచికర మైంది. ఆ పండంటే నాకు చాలా ఇష్టం!"

"ఆ పళ్ళు ఎక్కువగా తినటం వల్లనే మీరు డైబిటీస్ పేషెంటయ్యారని తెలుసు కదా?"

"తెలుసు!"

"తెలిసి కూడా ఆ పళ్ళే మితిమీరి తింటున్నారన్నమాట"

"నీ దృష్టిలో అది జింహ్వా చాంచల్యం కావచ్చు. కాని జీవ సత్వాలుడిగే ఈ సమ యంలో ఇంకా బ్రతకాలనే ఆశ నాకు దురాశే అవుతుంది. అందుకే ఈ వయస్సులో మనిషికి అతి ప్రీతికరమైన ఆహారాన్ని తీసుకుంటానంటే అభ్యంతరం అడ్డుపెట్టకూడదని నా సిద్ధాంతం!" కాస్సేపు మౌనంగా కళ్ళు మూసుకు ఏదో ఆలోచించి, "ఆఁ! చూడు బాబూ! షుగర్ కంప్లయింటున్న వాళ్ళకు ఆ పండు అంత మంచిదిగాక పోవచ్చు కాని. పసివాళ్ళకు పళ్ళరసం ఆరోగ్యప్రదమైంది. అందుకే వాని నోటి దగ్గర్నుంచి కూడా ఆ పండు లాక్కుంటావేమో. ఆ పని మాత్రం చేయొద్దు...ఇక వెళ్ళు!" అంటూ మంచం మీద వాలి ప్రక్కకు తిరిగి పడుకున్నారు.

ఆయనకి నేను ఒక్కణ్ణే సంతానం. ఎంత ప్రేమగా చూసేవారో అంత క్రమ శిక్షణతో పెంచారు. ఆయనంటే శ్రద్ధా

---



జల్లు

"నాన్నా...హాస్యపుజల్లు అంటే ఏమిటి నాన్నా?" పుస్తకం చదువుతూ అడిగింది గిరిజ

"మనిషి నవ్వేప్పుడు నోటినుండి పడే తుంప ర్లమ్మా" చెప్పాడు తండ్రి మావూళ్ళయ్య.

—బి వి యస్ బాబు (తెనాలి)

భక్తులేగాదు అమిత భయం కూడా! ఆయన ముందు ఇప్పటికీ పసిబిడ్డనేనేమో! అందుకే నోరు మెదపకుండా తిరిగి నా ఆఫీసు గదిలోకి వచ్చి యధాస్థానంలో చతికిలబడ్డాను.

మరునాడు ఉదయమే లేచిపోయి ఆయన కళ్ళు తిరిగి మంచంమీదే కూలిపోయాడు.

ఈ దృశ్యాన్ని చూసిన మా యావిడ కెవ్వున అరచింది.

బాత్‌రూంలోంచి పరుగున వచ్చిన నాకు నాన్నగారు మంచంమీద పడుకొని అర్థనిమీలిత నేత్రాలతో చూస్తూ ఆయాసపడ్డం గమనించాను. ఉలుకూ పలుకూలేదు.

మా బాబ్జి, "తాతా, తాతా" అంటూ ఏడుస్తున్నాడు.

వెంటనే డాక్టర్‌కు ఫోన్ చేశాను. ఆయన సలహాతోనే ప్రయివేట్ నర్సింగ్ హోంలో జాయిన్‌కూడా చేశాను.

ఏమయితేనేం; మరో వారం రోజులకు తన భారమైన శరీరాన్ని విసర్జించి తన దారి తాను చూసుకున్నాడు.

* * *

దరిదాపు సంవత్సరం గడిచిపోయింది. మళ్ళీ మామిడిపండ్ల సీజను వచ్చింది. హాల్లోవున్న మా నాన్నగారి ఆయిల్ పెయింటింగుకు, ఉదయమే మాల కొని వేసిన మల్లెపూలదండ హాలంతా మధుర పరిమళాలు విరజిమ్ముతోంది.

ఆయన వృద్ధులైనా ఇంట్లో ఎక్కడున్నా అదో పెద్దదనం. అంతేకాదు. ఆయన గంభీర కంఠ ధ్వని వింటే మా బాబ్జికి పండగ! మా యావిడకు తెలీని గర్వం!

కాని ఆయనిప్పుడు లేరు. అయినా ఆయన జ్ఞాపకాలు మా నుండి దూరంకాలేక పోతున్నాయి.

ఆయనొక పేదకుటుంబంలో పుట్టి, వారపు భోజనాలతో చదువుకొని, స్కాలర్ షిప్పులమీద డిగ్రీలు సంపాదించి, ఈ టౌన్‌లో ఒక ప్రముఖ ప్లీడరుగా పేరొంది కోర్టు మునిసిఫ్ గద్దె నలంకరించి, డిస్ట్రిక్ట్ జడ్జీగా ఉన్నతపదవిలో పదేళ్లుగా వుండి, వంశ దీపకుడుగా బంధుకోటిలో అశేష ప్రచారాన్ని, పొంది, అరవయ్యోపడిలో రిటైర్డు అయ్యారు.

అప్పటికే నేనుకూడా బి.యల్. పూర్తి చేసి లాయరు పట్టా పుచ్చుకున్నాను. విచిత్రమేమంటే ఆయన కాలంచేసే నాటికి ఆయన పెంచనుమించిన ఆదాయం పెరగలేదు.

నాన్నగారు వయస్సులో వుండగానే మా అమ్మ నన్ను కని తాను కళ్లు మూసిందట. అమ్మ గుర్తు నాకు అసల్లేదు. అయినా అమ్మ లేనిలోటు ఏనాడూ నాకు కనిపించకుండా, పెళ్ళిళ్ళ పేరయ్యలు పేరాశతో ఆయనకు మరో పెళ్ళి చేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా, చిరునవ్వుతోనే వాళ్ళ తిరిగి మాట్లాడకుండా నోరు మూయించి పంపించేశారని వినికిడి!

ఆయన కర్మయోగి!

నియమబద్ధ జీవితం!

ఆయన గతించిన తర్వాత బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గ దాచిన డబ్బులైతేనేం, ఇన్సూరెన్స్ పాలసీల ద్వారా వచ్చిన ఆదాయమైతేనేం, లక్షలుమించి నాకందింది.

ఈ కరువు రోజుల్లో సరిపడని నా ఆదాయానికి అగన చనిపోయికూడా ఒక వెలుగుబాట చూపించారు. ఆయనెంత దూరదృష్టిగల మనిషో! ఈ అసమర్థుడైన బిడ్డ భవిష్యత్తుకోసం ఎంత తపన పడ్డారో అని గతాన్ని నెమరు వేసుకుంటూంటే, నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"బంగినపల్లి మామిడిపళ్ళండోయి"... సన్నగా గేటు ముందునుంచి ఒక స్త్రీ కంఠం వినిపించి ఈ లోకంలో పడ్డాను.

నాన్నగారికి అతి ఇష్టమైన మామిడిపళ్ళ పిలుపు వినబడగానే ఏదో విచిత్రమైన అనుభూతి హృదిలో కలవేయగా, భారంగాలేచి వెళ్ళగా వీధి అరుగు దగ్గరికెళ్ళాను.

అప్పటికే మా యావిడ, గంపదించి పళ్లు బేరమాడుతోంది. ఆరేళ్ళ బాబ్జీ ఒక పండు నోట పెట్టబోతుండగా అదిలించి ఆ పండు లాక్కుంది వాడు బిక్క మొహం పెట్టాడు.

"వాణ్ణి ఓ పండు తిననివ్వరాదూ?" అప్పుడే వచ్చిన నేను చిన్న ఉచిత సలహా యిద్దా!

"తిననివ్వరాదూ?" విచిత్రంగా సాగదీసిందా మాట.

ఏమిటన్నట్టు ఆశ్చర్యంగా చూశాను.

"ఇవి ఎంగిలి చేయకూడదండీ! మావగారికోసం బేరమాడుతున్నా!"

నేను ఆశ్చర్యపోయా! ఎప్పుడోపోయిన మావగారి కోసం యిప్పుడు పళ్లు బేరమాడ్డమా?

"మొత్తం నూట పాతిక పళ్ళూ ఎంతకిస్తావో సరైన ధర చెప్పు?"

ఆ పళ్ళ మనిషి సాత్వికురాల్లాగా కనిపించింది. మొత్తం మీద ఆ గంపలోవున్న పళ్ళన్నీ తీసుకోడానికి మా యావిడ బేర

## మెజిస్ట్రేట్ పగ



చిన్నప్పుడు తప్పులు చేసి మాష్టారితో మొట్టికాయలు తినని వారుండరు. అయితే అటు వాటినన్నింటినీ అప్పటికప్పుడే మర్చిపోతాం. కానీ అలా మరచిపోలేదు కోపెన్ హాగెన్‌కు చెందిన హెల్మెట్ జెన్సన్. ప్రస్తుతం అతడు మెజిస్ట్రేట్‌గా వున్నాడట. ఆ మధ్య ఆయన దగ్గరికి తీర్పుకోసం 'ఓవర్‌స్పీడు' కేసొకటి వచ్చిందట. ముద్దాయి ఎవరో కాదు చిన్నప్పటి స్కూలు మాష్టారేనట. వెంటనే మెజిస్ట్రేటు ఆయన్ని 'ఇకెప్పుడూ కారును వేగంగా నడపను' అంటూ వెయ్యి సార్లు వ్రాసి యిమ్మని చెప్పాడట. అదే ఆయనకు విధించే శిక్ష అన్నాడు. చిన్నప్పుడు మాష్టారు తనకు విధించిన శిక్షను గుర్తు తెచ్చుకుంటూ

— ఎం. రజని శకుంతల (హైదరాబాదు)

చూడింది.

నాకు మతిపోయినంత పనైంది.

"ఇన్ని పండ్లెందుకే?" దిగులుగా అడిగాను.

"రేపు మావయ్యగారి సంవత్సరీకమండీ! అంటే ఆబ్దికం" చెవిటి వాడికి చెప్పినట్టు కాస్త గట్టిగానే చెప్పింది.

"అయితే?" అని అనాలోచితంగా ప్రశ్నించా!

ఆమె కాస్త బిగ్గరగా నవ్వింది.

నాకు మరీ అవమానమైంది. కోపంగా చూశాను

"ప్లీడరుగారూ! రేపు జరిపే ఏర్పాట్ల గురించి ఏమీ ఆలోచించలేదన్న మాట మామగారికి ఇష్టమైన ఈ మామిడిపండ్లు, కొత్తిలా ఆరగిస్తే; పరలోకంలో ఉన్న ఆయన ఆత్మ సంతృప్తిపడుతుందండీ! అందుకే ఈ పళ్ళన్నీ బేరంచేశా! ఆం!"

"గొప్ప పని చేశావులే మామిడిపళ్లు కావాలంటే; ఎన్ని కావాలన్నా, మావుళ్ళయ్యకు ఈ రాత్రి కబురుచేస్తే, పొద్దున్నే పెట్టుకొస్తాడు. ఆమెను పంపించేయి!" నా అజ్ఞానాన్ని మళ్ళీ పర్చుకోడానికి, ప్లీడరు తనాన్ని గుర్తు చేయడానికి. విసురుగా అన్న మాటలవి

ఆ మాటలు విన్న ఆ పళ్ళమ్మ మరీ ఘోరంగా గొల్లుమంది.

నేనూ మా యావిడ గతుక్కుమని అలాగే వుండిపోయాం!

ఆ దుఃఖాన్నుండి ఆమె తొందర్లో తేరుకునే స్థితిలో లేదు

"ఎందుకమ్మా ఏడుస్తావ్? పళ్లు నీదగ్గరే తీసుకుంటాంలే" అని సముదాయించడానికి ప్రయత్నించా!

ఒక్కసారి కళ్ళు తుడుచుకొని, మా ఇద్దర్నీ తేరిపార చూసి, "అందుకు కాదు బాబయ్యా నా ఏడుపు" అంది.

"మరెందుకూ?" మా యావిడ ఆత్రంగా అడిగింది.

"ఆ మావుళ్ళయ్య నా మొగుడేనమ్మా! ఆడు చచ్చిపోయి ఆరు మాసాలైంది" అంటూ ముక్కు చీది, మొగమంతా పట్టిన చెమటను పమిట కొంగతో తుడుచుకుంది.

నేనూ మా యావిడ తెల్లబోయాం!

"మావుళ్ళయ్య పోయాడా?" కాస్సేపటికి నిస్సత్తువగా రెట్టించా!

అవునన్నట్టు తలపంకించింది.

"ఎందుకు పోయాడు?" మా యావిడ ప్రశ్న!

"ఒళ్ళు పొగరు!" అని కాస్సేపు గాలి పీల్చుకొని "ఈ వీధిలో మరొకరు పళ్ళమ్మ కూడదని, అమ్మే వాళ్ళందర్నీ దౌర్జన్యంగా బెదిరించి పంపేశాడు. కడుపు మండిన వారందరూ కత్తికట్టారు బాబు అందరూ ఒకరై ఒకేసారి మూకుమ్మడిగా వచ్చి ఆడి మీదపడి చితకబాదారు"

"తరువాత?"

"ఇంకేముందీ! తెల్లారేసరికి ఆడికి వాతం కమ్మింది"

"పోలీసు కేసు పెట్టలేకపోయావ్!" నా లాయరు మనస్తత్వం ఊరుకోలేదు.

"అదే బాబూ! కేసు పెట్టద్దని ఆఖరి మాటగా చెప్పి మరీ ప్రాణం విడిచాడు. అని కళ్లు తుడుచుకుని. "ఆడి దారి ఆడు చూసుకొని నాకీ రాతరాశాడు." అంటూ పళ్ళన్నీ క్రింద పెట్టి, గంప దులుపుకొని, ఇచ్చిన డబ్బు తీసుక వెళ్ళిపోయింది

"అతి సర్వత్రా వర్జయేత్" అనుకుంటూ అలాగే వుండిపోయాను మా యావిడ మా బాబీ సాయంతో మామిడి పళ్ళన్నీ లోపలి చేర్చింది!

❋